# కోవ లక్ష్మిని భారీ మెజార్టీతో గెలిపించుకోవాలి



తిర్యాణి : సమావేశంలో మాట్లాడుతున్న ఆసిఫాబాద్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ హన్మాండ్ల జగదీశ్



జైనూర్ : కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న జడ్పీటీసీ కోవ అరుణ

- ఏఎంసీ వైస్ చైర్మన్ హన్మాండ్ల జగదీశ్

తిర్యాణి,అక్టోబర్ 29: ఆసిఫాబాద్ బీఆర్ఎస్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కోవ లక్ష్మిని భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని ఆసిఫాబాద్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ హన్మాండ్ల జగదీశ్ అన్నారు. మండలంలోని మంగీ పంచాయతీ పరిధిలోని కౌటాగం, ఎర్రబండ, పాతగూడ, కొలంగూడ తదితర గ్రామాల్లో ఆదివారం ఇంటింటా ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిపక్షాలు మాటలను ప్రజలు నమ్మవద్దని, ప్రజా సంక్షేమానికి పాటుపడే బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని మరోసారి ఆదరించాలని కోరారు. ఆసిఫాబాద్ నియోజకవర్గంలో రోడ్ల నిర్మాణానికి రూ. 150 కోట్లు మంజూరు చేసిన ఘనత సీఎం కేసీఆర్‌దేనని అన్నారు. ఎంపీపీ మర్సుకోల శ్రీదేవి, జడ్పీటీసీ చంద్రశేఖర్, ఫాక్స్ చైర్మన్ చుంచు శ్రీనివాస్, వైస్ చైర్మన్ శ్రీనివాస్, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, బీఆర్ఎస్ నాయకులు ముత్యం రాజయ్య కిలిసిటి శంకరయ్య పాల్గొన్నారు.

**కార్యకర్తలే మా పార్టీకి బలం**

జైనూర్,అక్టోబర్ 29 : కార్యకర్తలే పార్టీకి బలం అని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కనక యాదవ్‌రావ్ అన్నారు. జైనూర్, సిర్పూర్-(యూ), లింగాపూర్ మండలాల జడ్పీటీసీలు, ఎంపీపీలు, సర్పంచ్‌లు, ఎంపీటీసీల ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశాన్ని మండలకేంద్రంలోని బీఆర్ఎస్ అభ్యర్థి కోవ లక్ష్మి క్యాంప్ కార్యాలయంలో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బూత్ స్థాయి కమిటీల ద్వారా ఇంటింటా ప్రచారం నిర్వహించాలని, అలాగే పోస్టర్‌ను గోడలపై అతికించాలని సూచించారు. సీఎం కేసీఆర్ చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు, బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించాలన్నారు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాతో పాటు జోడేఘాట్‌లో కుమ్రం భీం పేరిట మ్యూజియం ఏర్పాటు చేశారన్నారు. జిల్లాలో అన్ని వర్గాల అభ్యున్నతికి ఆత్మగౌరవ భవనాలు నిర్మాణం చేపట్టారని, అలాగే ఆసిఫాబాద్ నియోజకవర్గం, జిల్లాకేంద్రాన్ని ఎంతో అభివృద్ధి చేశారని గుర్తు చేశారు. సిర్పూర్ (యూ) జడ్పీటీసీ కోవ అరుణ, వైస్ ఎంపీపీ చీర్లె లక్ష్మణ్ యాదవ్, మూడు మండలాల పార్టీ అధ్యక్షులు ఇంతియాజ్‌లాలా, తొడసం ధర్మారావు, ఆత్రం అనిల్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అత్రం భగవంత్‌రావ్, సహకార సంఘం చైర్మన్లు శివాజీ కేంద్రె, కొడప హన్నూపటేల్, సర్పంచ్‌లు మడావి భీంరావ్, ఆత్రం జాలింసావ్, మెస్రం భూపతి, నాగోరావ్, కుమ్ర శ్యాంరావ్, మెస్రం రాహుల్, పెందోర్ లక్ష్మణ్, నాయకులు ముండే సతీశ్, పెందోర్ బాబు, మోహన్ పవార్, గజానంద్ తదితరులు ఉన్నారు.

## బీఆర్ఎస్వీ సభకు తరలిన నాయకులు



బీఆర్ఎస్ రాష్ట్ర కార్యాలయం వద్ద బీఆర్ఎస్వీ నాయకులు

రెబ్బెన/ఆసిఫాబాద్ అంబేద్కర్ చౌక్, అక్టోబర్ 29 : హైదరాబాద్‌లోని బీఆర్ఎస్ ప్రధాన కార్యాలయంలో ఆదివారం జరిగిన బీఆర్ఎస్వీ రాష్ట్ర స్థాయి సమావేశానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ముఖ్య అతిథిగా హాజరు కాగా జిల్లా నుంచి పలువురు నాయకులు తరలివెళ్లామని బీఆర్ఎస్వీ జిల్లా నాయకుడు దుర్గం భరద్వాజ్ తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహం, బీఆర్ఎస్ అభ్యర్థుల గెలుపునకు తీసుకోవాల్సిన చర్యలు, తదితర అంశాలపై కేటీఆర్ దిశనిర్దేశం చేశారని తెలిపారు. తరలి వెళ్లిన వారిలో నాయకులు మహ్మద్ వసీం, మహ్మద్ ఇర్ఫాన్ హుస్సేన్, సాయికుమార్ ఉన్నారు.

## సీజన్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి



రోగులకు పరీక్షలు చేస్తున్న వైద్యులు

తిర్యాణి, అక్టోబర్ 29 : సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని సర్కారు దవాఖాన వైద్యాధికారి హర్షవర్ధన్ అన్నారు. మండలంలోని గంభీరావుపేట గ్రామంలో 30 పడకల దవాఖాన ఆధ్వర్యంలో ఆదివారం శిబిరం నిర్వహించారు. 45 మందికి సాధారణ వైద్య పరీక్షలు చేసి, 9 మంది రక్తనమునాలు సేకరించామన్నారు. అవసరమున్నవారికి మందులు అందించామని పేర్కొన్నారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్లు నైతం శ్రీనివాస్, ఏఎన్ రాధా, ఆశ, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎల్కపల్లిలో ..

బెజ్జూర్, అక్టోబర్ 29 : మండలంలోని ఎల్కపల్లిలో వైద్యాధికారి అజీమొద్దీన్ ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. మొత్తం 52 మందికి పరీక్షలు చేసి మందులు అందజేశామని, మరో 23 మంది రక్త నమూనాలు సేకరించామని ఆయన పేర్కొన్నారు. రక్త పరీక్షల అనంతరం చికిత్స అందించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఏఎన్ంలు మేఘన, సుస్మిత, ఆశ వర్కర్లు వైశాలి, సునీత, పార్వతి తదితరులు పాల్గొన్నారు.

## తుమ్మిడిహట్టిలో వైద్య శిబిరం



రక్తనమునాలు సేకరిస్తున్న వైద్య సిబ్బంది

కౌటాల, అక్టోబర్ 29 : మండలంలోని తుమ్మిడిహట్టి గ్రామంలో వైద్యాధికారి నవత ఆధ్వర్యంలో ఆదివారం శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జ్వరాలతో బాధపడుతున్న వారి రక్త నమూనాలు సేకరించి, అవసరమున్న వారికి మందులను అందించినట్లు తెలిపారు. నాటు వైద్యం, ఇతరులు ఇచ్చే మందులను వాడవద్దని సూచించారు. శిబిరంలో వైద్య సిబ్బంది శైలేందర్, సునీత, తదితరులు ఉన్నారు.

# ఘనంగా ధర్మచక్ర పరివర్తన్ దినోత్సవం



జిల్లా కేంద్రంలో ర్యాలీ నిర్వహిస్తున్న అంబేద్కర్ సంఘం నాయకులు

ఆసిఫాబాద్, అక్టోబర్ 29 : అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో లుంబినీ దీక్ష భూమి వద్ద ధర్మచక్ర పరివర్తన దినోత్సవాన్ని ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా జిల్లాకేంద్రంలో భారీ ర్యాలీ తీశారు. అనంతరం సభ స్థలం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పలువురు ప్రసంగించారు. అంబేద్కర్ బడుగు బలహీన వర్గాల కోసం ఎంతో కృషి చేశారని, ఆయన ఆశయ సాధనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలన్నారు. అంబేద్కర్ బౌద్ధ మతాన్ని స్వీకరించి బుద్ధుడి అడుగుజాడలో నడిచిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. రాత్రి కవాలి ఏర్పాటు చేశారు. వేడుకలకు గ్రామీణ ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున ప్రజలు తరలివచ్చారు. కార్యక్రమంలో అశోక్, విలాస్, హేమంత్, చైతన్య, హోక్కు, తుకారాం, ఆత్మారాం, శ్రీకాంత్ పాల్గొన్నారు.

# కళాకారుల్లో నైపుణ్యం పెంపునకు కృషి

ఆసిఫాబాద్, అక్టోబర్ 29 : జిల్లాలోని కళాకారుల్లో నైపుణ్యం పెంచేందుకు కృషి చేస్తున్నామని నవజ్యోతి సాంస్కృతిక సంస్థ వ్యవస్థాపకుడు, సినీ, టీవీ రంగ దర్శక, నిర్మాత దండ నాయకుల సురేశ్‌కుమార్ అన్నారు. ఆదివారం జిల్లాకేంద్రంలోని చైతన్య కళాశాలలో సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కళాకారుల వర్క్‌షాపులో పలు అంశాలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఏ రంగం అయినప్పటికీ అందులో రాణించాలంటే స్కిల్ డెవలప్‌మెంట్ అవసరమన్నారు. కళాకారులు నిత్యం అన్వేషిస్తే ముందుకు సాగవచ్చన్నారు. మరో రెండు నెలల్లో ఏడు రోజుల వర్క్‌షాపు నిర్వహించేందుకు కార్యచరణ చేపడుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సంస్థ అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, సభ్యులు సాయిని రాజశేఖర్, రామారావు, చంద్రశేఖర్, రమేశ్, రాధాకృష్ణచారి, విజయ్‌కుమార్, మానస, గుర్రాల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.





శిక్షణ ఇస్తున్న దర్శక,నిర్మాత దండ నాయకుల సురేశ్‌కుమార్



వర్క్‌షాపునకు హాజరైన వివిధ రంగాల కళాకారులు

## ఆర్థిక సాయం



చెక్కును అందిస్తున్న ఫొటోగ్రఫీ అసోసియేషన్ నాయకులు

కెరమెరి, అక్టోబర్ 29 : తెలంగాణ రాష్ట్ర ఫొటో, వీడియోగ్రఫీ సంక్షేమ సంఘం ఆదిలాబాద్ కార్యవర్గం ఆధ్వర్యంలో మండలకేంద్రంలోని ఆదివాసీ భవన్‌లో ఇటీవల మృతి చెందిన కెరమెరి ఫొటో గ్రాఫర్ జనార్దన్ కుటుంబానికి రూ. 1. 45 లక్షల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షుడు దొడ అశోక్ మాట్లాడుతూ ఇప్పటివరకు ఆదిలాబాద్ జిల్లాలో రూ. 3 . 95 లక్షలు అందించామన్నారు. ఆర్థిక సాయానికి పాటుపడ్డ రాష్ట్ర కార్యవర్గానికి జిల్లా ఫొటో గ్రాఫర్స్ తరఫున కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు మహేశ్, ఆదివాసీ ఫొటో వీడియోగ్రాఫర్ జిల్లా అధ్యక్షుడు ఆత్రం మాధవ్‌రావు, షిండే రాజేందర్, కాశీరాం ప్రవీణ్, విజయ్, విశాల్, సమీర్, సేవాదాస్, దేవేందర్, సుధాం, ఆత్రం రాము, మండల ఫొటో గ్రాఫర్స్ పాల్గొన్నారు.

## తాత్కాలికంగా ప్రజావాణి రద్దు

ఆసిఫాబాద్ అంబేద్కర్ చౌక్, అక్టోబర్ 29 : జిల్లాకేంద్రంలోని సమీకృత కలెక్టరేట్ భవనంలో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని అనివార్య కారణాల వలన తాత్కాలికంగా రద్దు చేశామని కలెక్టర్ బోర్కడే హేమంత్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. తదుపరి నిర్వహించే తేదీని ప్రకటిస్తామని, ప్రజలు గమనించి సహకరించాలని కోరారు.

## పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలి

జైనూర్, అక్టోబర్ 29 : పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని గ్రామ పంచాయతీ ఈవో శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మండలకేంద్రంలోని పవర్‌హౌజ్ కాలనీ, గణేశ్‌నగర్, వికర్‌సెక్షన్‌కాలనీల్లో ఆదివారం పంచాయతీ కార్మికులతో పారిశుధ్య పనులు చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విష జ్వరాలు ప్రబలుతున్న నేపథ్యంలో దోమలు వ్యాప్తి చెందకుండా చూసుకోవాలన్నారు. సర్పంచ్ మెస్రం పార్వతీలక్ష్మణ్, కారోబార్ దత్తు, పంచాయతీ కార్మికులు, సిబ్బంది పాల్గొన్నారు.